వారి ప్రయాణమునకు ముందు మహోపదేశము చేసి యాశీర్వదించు నని కూడ వార్త వ్యాపించెను. వలస వెళ్లదలచిన జనము చైత్రమాసాంతము నుండియే రాజమహేంద్రవరమునకు గుంపులు గుంపులుగా కూడ సాగిరి. ఇందరు జనమొక్కసారిగా నొకచోట కూడుచున్నందున వారికొరకెన్నియో సౌకర్యములను కట్టడిట్టములను జేయవలసి వచ్చెను. పౌరారోగ్యమునకు భంగము కలుగకుండ చేయుట మొంటటి పని. అట్టి నియమములను ఆగంతుకులు తెలిసికొని వానిని పాలించునట్లు చేయుట రెండవ పని. ఇట్లు వలసలు పోవువారు ఎట్టికార్యము లాచరించుటకును వెనుదీయని సాహసులు. అందును సమూహముగా చేరినవారు చేయు దుండగములు పట్ట శక్యము కాదు. ఇన్ని పనులు నిర్వర్తించుటకు సమర్థులగు రాజభటు లెందరేని అవసరము. ఎక్కువ పని యుండని దూరమండలములనుండి సహస్రసంఖ్యలుగా భటులను రాజమహేంద్రపురము పిలిపించిరి. అశ్వికులు శీఘ్రముగా వార్తలు చేర్చుచుండిరి. గజ బలములు పురరక్షణమునకు కేంద్రములలో నిలిచి యుండెను. పదాతు లంతట ప్రసరించి యుండిరి. ఈవిధముగా నెమ్మది నెమ్మదిగా రాజమహేంద్రపురము శాంతి నిలయము, పట్టణపు లక్షణములు లేక మహాసైన్యము పోగైన స్కంధావారమువలె మారిపోయెను.

బౌద్ధుల కన్నిటికంటె వైశాఖ పూర్ణిమ పెద్ద పండుగు. ఆనాడు ప్రతి బౌద్ధసంఘారామములోను, చైత్యములోను, క్షేత్రములోను పెద్ద ఉత్సవము చేయుదురు. ఆ తిరునాళ్లకు సూగుప్రజలు ప్రభలు కట్టుకొని పోవు నాచారము కలదు. చిన్న మ్రొక్కుబడు లున్నవారు వీపుప్రభలు కట్టుకొని వెళ్ళుదురు. ధనికులగువారు బండ్లపై ప్రభలు తీసికొనుపోవుట కద్దు. పశుజాడ్యములు వచ్చినప్పుడు బౌద్ధదేవతలకు మ్రొక్కుకొనుట కలదు. సయమైనచో నా పశువులతో శకటముకట్టి యందుపై ప్రభపెట్టి దేవతకు ప్రదక్షిణము చేయింతురు. నావలు నడుపువారు తరచుగా బౌద్ధాభిమానులు. వారు యాత్రికులను తీసికొనిపోవుచు నావలపై పెంకొలది ప్రభలు పెట్టువారు.

ఇట్లనేక విధములగు ప్రభలున్నను అవి ప్రభాస్వరూపమును నిర్వర్ణించునవికావు. ప్రభ యొక్క లాంఛనము! ఒక్కొక్కసమితి కొక్కొక్క ప్రభయుండును. ఒక్కొక్క శ్రేణి కొక్కొక్క ప్రభ యుండును. ఒక్కొక్క గ్రామమునకుగాని మండలమునకుగాని ప్రత్యేక లాంఛనము లుండును. వానితో ఒక్కొక్క శ్రేణి లాంఛనము మేళవించును.

ఏ వృత్తికి సంబంధించిన ప్రధానసాధనములు ఆ వృత్తిచే జీవించువారికి పూజ్యదైవతములు. పడవనడపువాడు అనుదినము పడవకు నమస్కరించి పడవ సాగించును. కుమ్మరుడు చక్రమును పూజించును. మగ్గము సాలీనికి పవిత్రము. మంగలి పొదిని దైవముగా భావించును. శిల్పికి బాడిత, ఉలి, సుత్తి, దిమ్మె, ఇత్యాదులు దైవతములు. తెలుకులకు గానుగ, చాకలికి బాన, గౌడుకు తాడి, గొల్లకు కంబలి— ఈ విధముగా నెన్నియేని పూజించును. కర్షకుడు ఏటేట నాగలిని కోటేరును పూజించి ఏరువాక సాగించును.

ఇట్లే వర్తకశ్రేణులకుగూడ వర్తకద్రవ్యమును బట్టి ప్రభాలాంఛనము మారును. ఈ వర్తకసంఘములకు సమయములనియు నామాంతరము కలదు. పదునెనిమిది సమయములు ప్రసిద్ధమైనవి కలవు. వ్యాపారము చేయు దినుసునుబట్టి సమయము భేదించును. 'సమయము'న కొక లాంఛన ముండును. అదియే ఆ 'సమయప్రభ.' అయ్యావళీ వర్తకసంఘమునకు తెడ్డువంటి యాకారము గల 'వజ్రభౌషిగ' చిహ్నము.

ఎవరి లాంఛనము వారి ప్రభాచిహ్నము! బౌద్ధ చిహ్నములకు బుద్ధవిగ్రహము, బోధిద్రుమము, అపసవ్యమగు స్వస్తికాకారముగల ధర్మచక్రము. ఇందులో నొకటిగాని కొన్నిగాని యన్నియుగాని బౌద్ధప్రభ లన్నిటిమీద నుండును. ఏ మండలమువారిది, ఏ శ్రేణివారిది, లేక, ఏ సమయమువారిది తెలియజేయు చిహ్నములు గూడ నుండును. ఒక్కొక్కతరి గ్రామ పుర సంజ్ఞలుగూడ నుండును. ఈ సంజ్ఞలు మారవు. చిత్రకారుల యూహకొలది వాని యలంకారములు మారవచ్చునే గాని స్వరూపము మారదు. తద్జ్ఞులైనవారు ప్రభ చూచినవెంటనే యది యెవరిదో తెలిసికొన గలరు.

బౌద్ధుల తిరునాళ్లలో ప్రారంభించినది శివాలయములకు చేరు భక్తజనులుగూడ నవలంబింప సాగిరి. వానిలో బౌద్ధచిహ్నములు తీసివేసి శైవచిహ్నము లెక్కించిరి. రంగురంగుల చిత్రములతో నీ ప్రభ లెంతయేని నయనాకర్షకముగ నుండును. చిత్రరచనలో సమర్థులగు చిత్రకారుల కందుకై విశేష ధన మిచ్చువారు.

వలసలుకూడ ఉత్సవములనే అనుకరించుచుండెను. ఒక్కొక్క జట్టు ఒక్కొక్క ప్రభ కట్టుకొని వచ్చుచుండిరి. ఆ వలస పోవువారిని కడసారిచూచి సాగనంపుటకు వారి బంధువులును బహుదూర మనుగమించుచుండిరి. ఈ వలసలు వీరోత్సవములవలె పరిణమించును. ప్రభలు దారివెంట పట్టణములలో పల్లెలలో నూరేగును. అవి ప్రధానాలయములలో నాగును. కొందరు వీరావేశముతో వీరాంగము వేయుదురు. సమగ్గులగు వారు ఖడ్గములు చదువుదురు.

ఈ నాడు అమరావతి నుండి వేంగి పట్టణము మీదుగా రాజమహేంద్రవరమునకు వలసజనము వచ్చిరి. వారివెంట నొక పెద్ద ప్రభ వచ్చెను. అది పురవీథుల నూరేగుచుండెను. దానిపై ప్రత్యేక లాంఛనము వ్యాఘ్రము. ఖడ్గములు చెప్పువారు సమగ్గులనేకు లుండిరి. ఒకడొకచోట చెప్పిన మరియొక డింకొకచోట చెప్పుచుండెను. అందులో నొక డిట్లు ప్రారంభించెను. అతడు ఖడ్గము చేతబట్టి ఆవేశముతో చెప్పుచుండ డోళ్లు మ్రోగుచుండెను. సువ్య శరభశబ్దములు మిన్నుముట్టెను.

హుమ్మని గాండ్రించి
హర్హరభ ! హర్హరభ !
రొక బొబ్బవేసినట
హర్హరభ ! హర్హరభ !
చంద్రుడే మినుమేప
హర్హరభ ! హర్హరభ !
చదికిలబడు !
హర్హరభ హర్హరభ !
వన్నె వన్నెల మేని, చిన్నెలు పలకింప !
కన్నులే పోవును చిన్న పులికి
భద్రగంభీరమా రౌద్రాకృతి గాంచి,
క్షుద్రజంతువు నేల జొచ్చివచ్చు
ఒకసారి కనువిచ్చి, యొడలు జృంభణచేయ
వడవడ మని భూమి వడకిపోవు !
మారవవిద్రావణాకారఘోరశత్రు
దారణాకార వ్యాఘ్రావతార, శరణు !
వీరసారంగ బౌద్ధవిహారసిద్ధ
నాగహార ప్రవృద్ధపున్నాగ శరణు !
హర్హరభ ! హర్హరభ ! హర్హరభ !

# పింగళి సూరన, తెనాలి రామకృష్ణుడు, భట్టుమూర్తి

(10 వ పేజీ తరువాయి)

సూ : రామకృష్ణుడంది నిజమే : దాన్లోగూడా మంచి చెడుగు లుంటాయ్. కొందరికా కవిత్వం సహజంగా దొరుకుతుంది, కొందరికిపట్టిస్తుంది.

రా : మా పద్యాల్నే మళ్లీ చదివ నంటవే యితర గ్రంథాల్నేం జూచావయ్యా?

సూ : నీ కొంటెతనం మానవుకదా! మిగతా వాట్ని చూడకుండా రచనాకౌశలానుభవ మున్నవాడనడగ్గ మాటకన్నా యెక్కువన్నా నా!

నే : మరొక సందేహం! రామకృష్ణయ్యగారూ! మాకు కొబ్బరికాయంటే యిష్టమా, మీ పాండురంగమాహాత్మ్యాన్ని నారికేళపాకంలో ఉంచారు?

రా : ఏమి టా ప్రశ్న? కొబ్బరి కాయంటే యిష్టంలేని అభాజను డెవడు? తీ పొచ్చిందా, కొంచెం పీచు దీసుకుని, పైచిప్పను పగలగొట్టి లోపలి నీళ్ల న్దాగి, కొబ్బరి నారగించలేరూ? ఎప్పుడూ ద్రాక్షపండ్లను మళ్లే నోట్లో కాయేసుకుని, ఆహా, తియ్యగా వుందని తలూపే చప్పిడి పనే యిష్టమైందా మీకు? ఇట్లాంటివాం ష్లతిరసాల్నే మాగిస్తార? ఇంకొక మాటడుగుతా: సంఘంలో బట్టిప్పుకు తిరిగితే బాగుంటుందా, తగుమాత్రం వస్త్రధారణం బాగుంటుందా— అట్లాగే కవిత్వంలో బంగనబయలు కవిత్వ మిష్టమా, అర్థం కొంచెం గూఢంగా నుండే దిష్టమా? కవిత్వం ద్రాక్షాసవం గాదని తెలుసుకోలేరూ?

నే : అదేమిటండీ, పుట్టెతిమంటే, పూర్వోత్తర మెత్తుతారూ! మీ కష్టమా, అంటే యిదంతా చదివారు.

రా : చదవక, నీ భవన విమర్శ కనుకూలించే పరిస్థితు లమర్చి మాట్లాడ్దా మనుకున్నావేం?

భ : (నాతో) ఖబడ్దార్! (రామకృష్ణుడితో) లాకపోతే, కవిత్వం నలుగురికి అర్థం కావక్కర్లేదా అని ఆయనడిగితే యేమిట్లో సో దెందుకయ్యా?

రా : నలుగురికీ అంటే?

నే : చదువుకున్న వాండ్లకు.

రా : ఎదువుకున్నవాండ్లంటే ఓనమాలు దువుకున్నవాండ్లకా; అర్థజ్ఞానం కుదిరిందాకా చదువుకున్న వాండ్లకా?

నే : రెండోరకం వాండ్లకే.

రా : రెండోరకం వాండ్లంటే, మా మీ కాలాల్లో భేద ముంది: మా కాలంలో పంచకావ్యా లిచదువుకుంటే ఆ జ్ఞానం కుదిరేది. మీ కాలంలో పెద్ద పరీక్షలు పాసయినా కొన్ని సుమతీశతకం పద్యాలే అర్థంకావుగా? అందుకని మా కాలంలో నట్లాటివాండ్లకు కొంచె మాలోచిస్తే మా కవిత్వ మర్థమయ్యేది. మీ కాలంలో వాండ్లకన్నావ్, ఇట్లాటి భాషాజ్ఞానశూన్యశిరోమణు లవుతాయిస్తా రని మే మనుకోలేనపుడు వీండ్ల కనుకూలించేవి వ్రాయలే దన్ననింద మామీద వేసుకుంటాడా. అప్పటికీ మీ కాలంలో అందరికీ అన్నీ అర్థమయ్యేవా అంటే చాలా పద్యా లర్థమయ్యేవి. అన్నీ యెవ్వరికోదప్ప అందరికీ యెప్పుడూ అర్థంకావు.


నే : చిత్రం. నాకు నవ్వుజెప్పారన్న మేం, బుద్ధొచ్చేట్టు చెప్పారు. ఇక సూరన్నగారూ, ప్రభావతీ ప్రద్యుమ్నం కథను పరిశీలిస్తే కొంచెం ఆంధ్రనైషధా న్ననుసరించిన ట్లుంటే!

సూ : అవి, కొంతచర్చ మీ కాలంవాండ్లు చేస్తున్నమాట గత్యాగత్యా, మాకు తెలిసింది. ముందీ అనుసరణ సంగతి: ఆంధ్రనైషధాన్ని వనపరిస్తే నది నన్నయభారతా న్ననుసరించింది. కొన్ని నన్నయనాక్యాలే వున్నాయ్ దాన్లో— అటువైన ఆంధ్రనైషధం శ్రీహర్షు ణ్ణనుసరించింది. శ్రీహర్షుడు వ్యాసుణ్ణనుసరించాడు. వ్యాసుడు విన్నదా న్ననుసరించాడు. ఇట్లా మూలాన్ని లాగుదాం ప్రద్ధానికీ. దానివల్ల మూలం దొరికిందనే సంతోషం కొంత, ఫలానికవి కడుగొప్పవాణ్ణనుకున్నాడు, వీడి బ్రతుకు కైలబడ్డది, ముందా యా వాడు లేకుంటే వీడేం జేయగలిగేవాడు—అని వీణ్ణి తిరసించడాని కవకాశముంటుంది. అదెప్పు డుఅకరిస్తుందీ—ఆ కవి తాను ఘనుణ్ణని గర్వపడితే, లేకుంటే ఆతను గట్టివాడని అంతా బ్రహ్మరథం పడితే. నా విషయంలో నా రెండూ లేవే! నేను రాఘవ పాండవీయంలో 'శౌరి నానుకంపా ఘనబుద్ధి చూపెద చమత్కృతిమత్కృతిమత్కృతిత్వయుక్' అని చెప్పుకున్నా. ఇక నా బ్రహ్మరథ విషయం నాన్నెవరూ పట్టలేదు. ఎవరైనా ఊసుబోక పట్టినా నా తర్వాత వారు, అది నా దోషం కాదే? ఏదో యెవరైనా పెద్దవారడిగా రనో, నాకు దనసహాయ మిక్కరుండి అంకితరీత్యా సముకూర్చుకుందామనో, లేకపోతే ఏదో తోచి వ్రాద్దామన్న వాంఛచేతనో వ్రాశాగాని, నా గ్రంథాలన్నీ అంతకన్నా యేదో మహాకార్యం చేస్తున్నామని అనుకోలేదు. ఇంతకూ, వాదకోస మనుకరణానిదే అందాం, దాన్లోమటుకు మించు చూపించరాదూ? వట్టి చప్పడి అనుకరణ లోకానికి రుచించి గ్రంథాన్ని నిలుపుతుందా? మరొకటి, సృష్టిలో అనుకరణ లేం దెక్కడ? ఎందుకీ వ్యర్థ పరిశోధనా విభూతి?

రా : బాగా చెప్పావయ్యా సూరన్నా! ఇంతకూ మావాడి గ్రంథంలో వాం సొకటుగా నైషధంలోది. దాన్లో వుంది దీన్లో వుంది కాబట్టి యీయన నాయన్ననుకరించాడవా? మావాడి కవిత్వంసంగతి నేంజెప్తా విను:—ఇతని గడుసుదనం సంగతి చెప్పనప్పు డితని కవిత్వం సంగతి కొంత చెప్పా. మిగతాది కావలసింది యితనే రాఘవపాండవీయంలో నిందాకన్న పద్యపాదంలో జెప్పుకున్నాడు. ఈయ నేం స్వతంత్ర పంథ నేర్పరచ్చ నని యెక్కడా చెప్పకోలా. కాని కథ నడిపించే చమత్కారం తిక్కనగారి తర్వాత నీయనకే వుందని నేను ఘంటాపథంగా చెబ్తా. ఆ హంస, దాని మచ్చమాయా, యెట్లా మాట్లాడుతుందీ, ముద్దుల మాట గద్దూ మాట్లాడుతుందే! అంతేనా, కళాపూర్ణోదయం— నీయన చూపిన సంభాషణా కౌశలం జూడూ! మిగతా కవిత్వాంగా లన్నావ్, ఆంధ్రంలో కాని కంతకవితమే. ధారాశుద్ధి, భావపటిమ, కల్పనాచమత్కారం యింకా యింకా, మావాడు…ఇంత కంటే యేమీ చెప్పలేను. [సశేషము]


తిలక్
మిస్కి
ఇంగువ
వెల పౌను 1 కి
రు. 2-14-0 లు.
తయారు చేసినవారు
గోపాల్‌జీ చాంప్‌షీ అండ్ కంపెనీ,
30, గోవిందప్పనాయక్ వీధి,
జి. టి. మద్రాసు.
భీమవరమునందు స్టాకిస్టులు :
కరమూరి సూర్యనారాయణమూర్తి & శ్రీరామమూర్తి
పెరుమల వరదయ్యా సన్సు.
బొండాడ నూరయ్య,
ఆకుల సుబ్బయ్యా శంకర మునలయ్య
సన్నిధి రామారావు &
సత్యనారాయణమూర్తి.




జీవితమునకు క్రొత్తకాంతి!
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతము
ఈ ఆనంద సంసారం
ఒక ఆరోగ్య చిత్రం. జీవామృతము బలవర్ధక ఔషధం.
స్త్రీలూ, పురుషులూ సేవింపవచ్చును. ఇది జీవితమునకు క్రొత్తకాంతి నిచ్చును, దేహమునకు చురుకుదనమునిచ్చి దేదీప్యమైన ఆరోగ్యమును ప్రసాదించును.